ప్రజాశక్తి

ఆదివారం 19 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







గృహ నిర్మాణాల లక్ష్యం నెరవేరేనా?

- **10 వేల ఇళ్లకుగాను ఉగాదికి లక్ష్యం 2 వేలు**
- **మోడల్ లే అవుట్ దుస్థితి ఇదీ..!**

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

ఎంతో ఆర్భాటంగా పేదలకు పట్టాలు పంపిణీ చేయడంతోపాటు ఇళ్ల నిర్మాణాలకు పలుమార్లు శంకుస్థాపనలు చేసినా ఏమాత్రం పురోగతి కనిపించడంలేదు. విజయవాడ రూరల్ మండల వ్యాప్తంగా 10,500 మందికి ఇళ్ల పట్టాలిచ్చారు. వీరిలో 2,310 మంది గొల్లపూడి వాసులకు కొండపల్లిలో స్థలాలు ఇచ్చారు. కానీ అక్కడ ఇళ్ల నిర్మాణ పనులు నేటికీ చేపట్టలేదు. అలాగే నైనవరం గ్రామ పేదలకు పాతపాడులో ఇవ్వగా అక్కడ కూడా అదే పరిస్థితి. ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే మోడల్ లే అవుట్‌గా ఉన్న విజయవాడ రూరల్ మండలం నున్నలో ఇళ్ల నిర్మాణం మరీ మందకొడిగా సాగుతోంది. మండలంలోని గూడవల్లి, నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, నున్న, అంబాపురం గ్రామాలకు చెందిన సుమారు ఆరు వేల మంది లబ్ధిదారులకు నున్న వికాస్ కళాశాల రోడ్డులోని లే అవుట్లో ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత సామూహికంగా శంకుస్థాపనలు చేశారు. ఏడాది క్రితం మూడు వేల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా, ఇప్పటి వరకు కేవలం 700 నిర్మాణాలు మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. నున్న (మిగతా 6లో)

కృష్ణానదిలో స్నానాలు చేస్తున్న జనం; ఘాట్లో జల్లు స్నానం; యనమలకుదురులో భారీ ప్రభలు, కళారూపాల దృశ్యాలు







శైవ క్షేత్రాలు కిటకిట

మహాశివరాత్రి సందర్భంగా శనివారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో శైవక్షేత్రాలు యాత్రికులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ దుర్గాఘాట్, సీతమ్మవారి పాదాలు, పున్నమిఘాట్లలో నదీ స్నానం, జల్లు స్నానాలు చేశారు. పవిత్ర సంగమం, సాగర సంగమం వద్ద తెల్లవారుజామున మూడు గంటల నుండే యాత్రికులు తరలివచ్చి స్నానాలు చేశారు. యనమలకుదురులో భారీ ప్రబలతో ఊరేగింపు నిర్వహించారు.

(వార్తలు లోపలి పేజీల్లో)



అపశృతి

కృష్ణానదిలో మునిగి యువకుడి మృతి

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : శివరాత్రి రోజున తండ్రికి పిండ ప్రదానం చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కష్ణా నది పాయలో మునిగి మరణించిన ఘటన తోట్లవల్లూరులో చోటుచేసుకుంది. ఉయ్యూరుకు చెందిన భావిశెట్టి చరణ్ (20) తల్లి, చెల్లితో కలిసి తన తండ్రికి పిండ ప్రదానం చేసేందుకు శనివారం తోట్లవల్లూరు వచ్చాడు. ముగ్గురు స్నేహితులతోపాటు కష్ణానది పాయలో స్నానం చేస్తుండగా, (మిగతా 6లో)

త్వరలో తూర్పు బైపాస్‌కు శ్రీకారం

- **డిపిఆర్ టెండర్లు దక్కించుకున్న 'చైతన్య'**
- **49.8 కిలో మీటర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు**
- **కృష్ణానదిపై 3.7 కిలో మీటర్ల వంతెన**
- **రూ.4,608 కోట్లు ఖర్చవుతుందని అంచనా**

ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు అతి త్వరలో పట్టాలెక్కబోతున్నాయి. తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ రూపకల్పన నిమిత్తం టెండర్లు ఆహ్వానించగా, చైతన్య కన్సల్టెన్సీ టెండర్లు దక్కించుకుంది. డిపిఆర్ రూపకల్పన కూడా దాదాపు సిద్ధమైనట్లు తెలిసింది. కృష్ణాజిల్లా పొట్టిపాడు నుంచి గుంటూరు జిల్లా కాజ వరకు మొత్తం 49.3 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించారు. దీనిలో భాగంగా కృష్ణానదిపై 3.7 కిలోమీటర్ల మేర వంతెన నిర్మించనున్నారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుకు రూ.4,608 కోట్ల మేర వ్యయమవుతుందని అంచనా. విజయవాడకు పశ్చిమవైపు చిన్న అవుటపల్లి నుంచి గొల్లపూడి మీదుగా కాజ వరకు ఇప్పటికే బైపాస్





నిర్మాణం వేగంగా జరుగుతోంది. తూర్పువైపు కూడా బైపాస్ కావాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికి సమ్మతించిన కేంద్రం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ద్వారా ఎలైన్‌మెంటు ఖరారు, డిపిఆర్ సిద్ధం చేయిస్తోంది. ముందుగా తూర్పు బైపాస్ 40 కిలోమీటర్లు మేర ఉంటుందని భావించగా.. ఆ తర్వాత నాలుగు మార్గాలను పరిశీలించారు. దీనిలో 49.3 కిలోమీటర్లు ఎలైన్‌మెంటుకు నేషనల్ హైవేస్ (ఎన్‌హెచ్) ఆమోదం తెలిపే అవకాశం ఉందని తెలిసింది. దాదాపు ఖరారైన ఎలైన్‌మెంటు ప్రకారం...కృష్ణాజిల్లా పరిధిలో 29.5 కిలోమీటర్లు, గుంటూరు జిల్లా పరిధిలో 19.7 కిలోమీటర్లు మేర రోడ్డు నిర్మాణం ఉంటుంది. నాలుగు వరుసలుగా దీనిని నిర్మించనుండగా, భవిష్యత్తులో ఆరు వరుసల విస్తరణకు వీలుగా 60 మీటర్ల వెడల్పుతో ఎలైన్‌మెంటు ఖరారు చేస్తున్నారు. మొత్తం 295 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంటుందని అంచనా. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.4,608 కోట్లుగా అంచనా వేశారు. నిర్మాణ వ్యయం రూ.2,215.48 కోట్లుగా ఉంటుందని అంచనా. కృష్ణానదిపై వంతెనతోపాటు 22 ప్రధాన వంతెనలు, 2 ఆర్ఒబిలు, (మిగతా 6లో)

నేడు ఎస్ఐ ప్రిలిమ్స్ పరీక్ష

ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఎస్ఐ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం కృష్ణాజిల్లాలోని 11 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్‌పి పి.జాషువా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల సెక్షన్ 144 సిఆర్‌పిసి 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం 5502 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షా సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించేదిలేదని తెలిపారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షకు అభ్యర్థులంతా 9 గంటలకే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, స్టాప్‌వాచ్లను అనుమతించబోమని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, బ్లూ, బ్లాక్ పెన్‌లు, ఒరిజినల్ గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని పేర్కొన్నారు.



గందరగోళం వద్దు

కానూరు, గన్నవరం పరిధిలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను ముందుగానే పరిశీలించు కోవాలని ఎస్‌పి సూచించారు. సిద్ధార్థ ఇనిస్టిట్యూట్స్ పేరుతో 7 కేంద్రాలు ఉన్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ముందుగానే కేంద్రాలను సందర్శించడం వల్ల ఆలస్యాన్ని అధిగమించవచ్చని సూచించారు.

దళారులను నమ్మొద్దు

పరీక్ష రాయకుండా డబ్బులిస్తే ఉద్యోగం వస్తుందన్న దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని ఎస్‌పి హెచ్చరించారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే ఉద్యోగం లభిస్తుందని స్పష్టంచేశారు. మహిళా అభ్యర్థుల సౌకర్యార్థం మహిళా సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు.



అన్నప్రసాదాల పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహాశివరాత్రి సందర్భంగా కొత్తపేటలోని శ్రీనగరాల సీతారామస్వామి దేవస్థానం వద్ద, చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం (కొత్త అమ్మవారి గుడి) వద్ద శ్రీశైల



క్షేత్ర భ్రమరాంబిక మల్లికార్జునస్వామి నగరాల సంఘం నిత్యాన్నదాన వసతి సత్రం కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి కొరగంజి జగన్ మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా సుమారు ఎనిమిది వేల మందికి ప్రసాదాలను పంపిణీ చేశామని, అలాగే 1500 మందికి పైగా యాత్రికులకు అన్నప్రసాద వితరణ చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నల్లాన సూర్యారావు, పిళ్లా మోహనరావు, బెవర సూర్యనారాయణ, పణుకు రమేష్, జగుపిళ్ళ మహేష్, గుజ్జారి అమర్, లింగిపిల్లి రామకృష్ణ, కొరగంజి చక్రవర్తి, ప్రముఖ డోనర్ ఇలిపిళ్ల రంగనాయకమ్మ , బాయన శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ సామారంగం చౌక్‌లోని శ్రీ చల్లంరాజు వెంకట శేషయ్య ధర్మసత్రం సేవా కార్యక్రమాల్లో భాగంగా పాత శివాలయం, దుర్గగుడికి వచ్చే యాత్రికులకు కెనాల్ రోడ్డులోని నడక మార్గమున ఉచితంగా చక్కెర పొంగలి, పులిహోర, తాగునీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్రం కార్యనిర్వహణాధికారి యం.సత్యప్రసాద్‌బాబు, ట్రస్టుబోర్డు చైర్మన్ వాసా ఆదినారాయణ (బాబు), విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ, శ్రీనన్న దళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శనివారం వెయ్యి మందికి మజ్జిగ,



వాటర్ ప్యాకెట్లను దవాసవి కపుల్స్ సెక్రటరీ పెనుమూడి సత్యనారాయణ, ట్రెజరర్ కొత్త రమేష్‌కుమార్ ఇద్దరి సహాయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గౌరవాధ్యక్షులు కొత్త పురుషోత్తం, వాసవి అర్‌సి కొత్త కృష్ణారావు, అర్‌ఎస్ కర్లపాటి కొండ, వాసవి క్లబ్ నందనవనం యశోద నాగరాజు పాల్గొన్నారు.

రైతుల కోసం డ్రోన్ స్ప్రే

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రైతుల కోసం ఎఫ్‌ఎంసీ కార్పొరేషన్ సంస్థ డ్రోన్ స్ప్రే సేవలను ప్రారంభించినట్లు సంస్థ నిర్వాహకులు అన్నవరపు రవి ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ ఏవియేషన్, సంస్థతో పాటు ప్రభుత్వ శాఖ ధ్వారా అనుమతి తీసుకున్ని డ్రోన్ స్ప్రేవలను అందుబాటులోకి తీసుకవచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా పంట ఉత్పాతకత పెరుగుతుందన్నారు. డ్రోన్ స్ప్రే సేవలను రైతు యాప్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ప్రారంభించారని, త్వరలో అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నట్లు తెలిపారు.

టొరెంట్ ఫార్మా అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఫార్మా రంగంలో వస్తున్న మార్పులను గురించి తెలియచేసేందుకు టొరెంట్ ఫార్మా సంస్థ వివిధ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సలంస్థ ప్రతినిధి సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా క్యాల్షియం లోపం గురించి ప్రతి ఒక్కరికీ తెలియచేయడంతో పాటు ఎటువంటి ఆహారం తీసుకోవడం వలన క్యాల్షియం సమస్యను పరిష్కరించుకోవచ్చునో తెలియజేయనున్నట్లు తెలిపారు. ఫార్మా రంగంలో వస్తున్న నూతన ఉత్పత్తులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేస్తున్నామని తెలిపారు.

గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఆటోనగర్ పంటకాలువ రోడ్డులో రాష్ట్రంలోనే తొలిసారిగా గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్‌ను ప్రారంభించినట్లు సంస్థ సీఈవో హైదర్‌ఖాన్ తెలిపారు. రోజురోజుకూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడంతో నగరంలో అత్యాధునిక సదుపాయాలతో షోరూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. బిఎస్‌ఇ స్కూటర్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్‌తో కలిసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షోరూమ్‌లో ఇటీవల ప్రారంభించిన ఇ- ఆటో ఇబ్లూ రోజీ , ఇసైకిల్ శ్రేణిలో ఇబ్లూ స్పిన్ మూడు వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వినియోగదారులు షోరూమ్‌కు వచ్చి టెస్టు డ్రైవింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభించామని, రుణ సదుపాయం కూడా బ్యాంకుల ద్వారా



కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌ఇ స్కూటర్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ అధినేత సాంబశివరావు పాల్గొన్నారు.

డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డివైఎఫ్‌ఐ, ఫెర్రి రామాలయం యూత్ ఆధ్వర్యంలో శివరాత్రి పండగ సందర్భంగా ఫెర్రి రోడ్డు వద్ద వివిధ గ్రామాల నుంచి వచ్చిన యాత్రికులకు అల్పాహారం, మజ్జిగ శనివారం పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ సాయిగణేష్, మాజీ 9వ వార్డు సభ్యులు రాయపూడి వెంకటరావు, డివైఎఫ్‌ఐ యూత్ ఆర్గనైజేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్, డివైఎఫ్‌ఐ నాయకులు బి.కృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కొంతమంది యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి బానిస అవుతుంటే మరి కొంతమంది యువత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పి.భరత్, బి.కృష్ణతేజ, ఎన్.రాజు, ఆర్.వరుణ్, ఎన్.పోతురాజు, తునిల్, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, నాని, చింత వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చీరలు, పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్

భావన్నారాయణ వీధిలోని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో గొడ్డంటి నారాయణరావు జయంతి ఉత్సవం సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, కార్యదర్శి సాయి వినయ్‌కుమార్ తన తండ్రి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎం.ఎం. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహంతి వాసు, సంస్థ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర కుమార్, వాలంటరీ కో-ఆర్డినేటర్, హెల్త్ సర్వీసెస్ రీజినల్ కో-ఆర్డినేటర్ అపర్ణ, ఫెసిలిటీ మెంటల్ రసీదా, టీజీ కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం పేద మహిళలకు, హిజ్రాలకు చీరలు, పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇన్చార్జ్ జయలక్ష్మి, సభ్యులు శివప్రసాద్, అజయ్ పాల్గొన్నారు.



వంద పడకలుగా నందిగామ ప్రభుత్వాస్పత్రి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ప్రభుత్వాస్పత్రిని వంద పడకలుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో ప్రజలు హర్షం



వ్యక్తం చేస్తున్నారు. వంద పడకలుగా విస్తరించడం కోసం రూ.34.48 కోట్లు మంజూరు చేశారు. 52 మంది అదనపు ఉద్యోగులు నియామకం కానున్నారు. వైద్యం కోసం విజయవాడ వెళ్లకుండా నందిగామలోనే వైద్యం చేసుకునే అవకాశం కలుగుతుంది. విజయవాడ-హైదరాబాద్ జాతీయరహదారి నందిగామ నుండి మధిరతో పాటు ఇతర రోడ్లపై రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సదుపాయం అందే అవకాశముంది. ప్రస్తుతం వైద్యులు, సిబ్బంది 96 మంది ఉన్నారు. వీరిలో 23 మంది వైద్యులు ఉంటారు. ముగ్గురు గైనకాలజిస్టులు, ముగ్గురు జనరల్ వైద్యులు ఉంటారు. ఆర్థోపెడిక్, చిన్న పిల్లలు, చర్మ ప్రత్యేక వైద్యులు ఉంటారు. పది మంది వైద్యులకు ఏడుగురే మాత్రమే పని చేస్తున్నారు. మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అప్‌గ్రేడ్ కానుండటం వల్ల స్పెషలిస్టు వైద్యులు రానున్నారు. పట్టణ సమీపంలోని వైద్యశాల ఏర్పాటుకు హనుమంతుపాలెం వద్ద టిడ్కో లేఅవుట్‌లో ఐదు ఎకరాల భూమిని కేటాయించారు. ఇక్కడ భవనాలు నిర్మించి గాంధీ సెంటరులో ఉన్న ఆస్పత్రిని తరలించనున్నట్లు నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుడివాడ సాంబశివరావు తెలిపారు. వంద పడకలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మంత్రి మండలి ఆమోదించిందని, ప్రభుత్వ ఉత్తర్వులు అందాల్సి ఉందని ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ బి.సీతారావమ్మ తెలిపారు.

దాతల సహకారంతో సుందరీకరణకు చర్యలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో సుందరీకరణ ధ్యేయంగా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కౌన్సిలర్లు తన్నీరు నాగమణి, దువ్వల రమాదేవి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట ఆర్టీసీ బస్టాండ్ ముందు 20 అడుగుల స్థలంలో గ్రీనరీ మరియు ఫౌంటెన్ ఏర్పాటు చేయడానికి ఆర్టీసీ వారిని అనుమతిని కోరగా వారు అంగీకరించడంతో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశానుసారం పనులు మొదలుపెట్టడం జరిగిందన్నారు. ఆ పనులన్నీ దాతల సహాయంతో మాత్రమే చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, వారి సోదరులు సామినేని రవిచంద్ర ముందుకు వచ్చి దానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని తామే భరిస్తామని హామీనిచ్చారాన్నరు. దీనిపై టిడిపి వారు రాద్ధాంతం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కమిషనర్ మాటలను వక్రీకరించడమే కాకుండా ఏదో ఒక



విధంగా రాజకీయం చేయాలని చూస్తూ అభివృద్ధిని అడ్డుకోవడం తగదన్నారు. వీలైతే అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు షేక్ బషిరున్నిసా, పట్టణ వైసిపి మహిళా విభాగ అధ్యక్షురాలు ముసిని రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ : సిపిఎం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద, రైతు, కార్మిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమని మండల సిపిఎం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో శనివారం సీపీఎం నేత పిడమర్తి బాబు నివాసం వద్ద జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉందని, పేద వర్గాలకు అన్యాయం చేశారని విమర్శించారు. కనీసం బడ్జెట్లో రైతులకు గిట్టుబాటు ధరలు, పెంచాలని ఆలోచన లేకుండా పోయిందన్నారు. ఎరువులు విత్తనాలు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. వివిధ వర్గాల కార్మికులకు ఎటువంటి ప్రాధాన్యం కల్పించే ప్రయత్నం చేయలేదన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని రోజులు పెంచాలని, రోజుకు 600 రూపాయల కూలి వచ్చే విధంగా పని కల్పించాలని కోరారు. కార్పొరేట్ సంస్థలు కోట్లాది రూపాయల రుణాలను బ్యాంకులకు ఎగ్గొట్టి స్వేచ్ఛగా తిరుగుతున్నా మరలా వారికే బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం కార్మిక, కర్షకులకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా నాగేశ్వరరావు, పెద్ద రాజు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

22న వాహనాల వేలం

ప్రజాశక్తి-నందిగామ

ఈ నెల 22వ తేదీన మైలవరం ఎస్ఇబి స్టేషన్ వద్ద వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు నందిగామ ఎస్ఇబి స్టేషన్ సిఐ ఎన్.ఇంద్రజిత్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైలవరం ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టుబడిన వాహనాలు వేలం పాటలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. మైలవరం 34 వాహనాలు, గంపలగూడెం 6, జి.కొండూరు 3, రెడ్డిగూడెం 3 వాహనాలకు వేలం పాట జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు పాటలో పాల్గొనవచ్చని చెప్పారు.



'గ్రీన్‌టెక్' సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణానికి వచ్చిన ప్రముఖ సామాజికవేత్త బోడె రామచంద్రయాదవ్‌ను షేర్ మహమ్మద్ పేట గ్రామస్తులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ ప్రధాన సమస్య అయిన గ్రీన్‌టెక్ కర్మాగారం విష వాయువులు వెదజల్లుతున్న కారణంగా అనేకమంది అనారోగ్య పాలవుతున్నారని, ప్రభుత్వ పాఠశాలకు అతి సమీపంలో ఉన్న కెమికల్ కర్మాగారాన్ని వెంటనే తొలగించాలని, గ్రామంలోని విద్యార్థులు అనేక మార్లు అనారోగ్యం పాలయ్యారని, ఫ్యాక్టరీ సమీపంలో రైతులు శ్వాస కోశ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. దీనిపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు అనేకమార్లు వినతులు అందించినప్పటికీ ఫలితం లేదని, సమస్యను కేంద్ర, రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు.

20న 'రాయబారం'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బంటుమిల్లి : ధాన్యం డబ్బులు రైతులు ఖాతాల్లో జమ చేయాలని, రైతుల వద్ద ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరుతూ విజయవాడలోని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాలయం వద్ద ఈనెల 20వ తేదీన జరిగే రాయబారం కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు అధిక వర్షాలు, తుఫానులకు తట్టుకుని ఇబ్బందులు పడి ధాన్యాన్ని పండించి ఆర్‌బికెల్లో అమ్మితే ఇప్పటికీ డబ్బులు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండో పైరు మినుము పెసర వచ్చిన తర్వాత వరి కుప్పలు నూర్చే అలవాటు ఉన్న ప్రాంతాల్లో ఈ నెల 16న ధాన్యం కొనుగోలు నిలిపివేస్తామని ప్రకటన పిడుగుపాటు లాంటిదన్నారు. ఇప్పటికి 40 శాతం కుప్పలు నూర్చవలసి ఉందని, కావున ఖరీఫ్ ధాన్యం మొత్తం కొనుగోలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. కావునా పై సమస్యల పరిష్కారానికి 20వ తేదీన జరిగే రాయబారం కార్యక్రమానికి రైతులు కౌలు రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బంటిమిల్లి కార్యదర్శి లంకదాసుల అజయ్ గోష్, పట్టపు యేసు బాబు, కృత్తివెన్ను మండల కార్యదర్శి సమ్మిట నాంచారయ్య, గోపు వెంకన్న సుజ్ఞానం, జనార్ధన్ రావు, మారు బోయిన సూర్యనారాయణ, పుప్పాల అర్జున్ రావు, పాశం విట్టల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేయాలని, రైతుల వద్ద ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరుతూ ఏపి రైతు సంఘం, ఏపి కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల ఇరవయ్యో తేదీన విజయవాడ లోని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్యాలయం వద్ద చేపట్టిన రాయబారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన రాయబారం కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని నేతలు కోరారు. ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు,మొవ్వ మండల కమిటీ సభ్యులు వడ్డే వెంకటేశ్వర రావు, బొల్లా సుబ్రహ్మణ్యం, బత్తిన రామచంద్ర రావు, ఏపి రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మద్దెల బసవా రావు తదితరులు రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసిన వారిలో ఉన్నారు



బంటుమిల్లిలో మాట్లాడుతున్న నాయకులు

బ్యూటీథెరపీ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, యస్ఈఈడిఏపి సంయుక్త ఆధ్వర్యంలో 10 తరగతితో పాటు బ్యూటీథెరపీస్ట్‌గా 2 ఏళ్ళ అనుభవం లేదా ఇంటర్, ఆపైన విద్యార్హత కలిగిన మహిళలకు సీనియర్ బ్యూటీ థెరపీస్ట్ కోర్సు సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సీపాన శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నిమ్మకూరులోని మహిళా ప్రాంగణంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణ కాలం మూడు నెలలు ఉంటుందని, ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు సర్టిఫికెట్టుతో పాటు తగిన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఆసక్తి గల మహిళలు అవకాశాన్ని వినియోగించుకావాలని కోరారు. మరింత సమచారం కోసం సందీప్ 9966788993 కు సంప్రదించాలని సూచించారు.



వివరాలు తెలుసుకుంటున్న డాక్టర్ గీతాబాయి

పెదకళ్లేపల్లి పిహెచ్‌సిలో తనిఖీ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలు లో భాగంగా జిల్లా వైద్యాధికారిణి డా. గీతాభాయి పెదకళ్ళేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి సిబ్బంది నుంచి పలువివరాలు సేకరించారు. అనంతరం స్నాన ఘాట్ లను సందర్శించి ప్రజలకు అందిస్తున వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గనాగమల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అపరాల పంటలో దిగుబడులు ముఖ్యం

ప్రజాశక్తి- కోడూరు : అపరాల పంట సాగులో దిగుబడి అనేది చాలా ముఖ్యమని ఇండో లైఫ్ స్టేట్ హెడ్ మనోహర్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి కోడూరు మండల పరిధిలోని పిట్టలంక గ్రామ సమీపంలో గబ దగ్గర్లో ఆదర్శ రైతు మర్రే నరసింహారావుకు చెందిన వ్యవసాయ క్షేత్ర మైదానంలో ఇండో లైఫ్ కంపెనీవారు రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇండో లైఫ్ స్టేట్ హెడ్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఇండో ఫీల్ కంపనీ వారు ఇన్నర్ జిమ్ వైటల్ అనే నూతన మందు ను మార్కెట్లోకి తీసుకురావడం జరిగిందని, దీనిని పూత , పింద సమయంలో వాడడం వల్లన అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. పూత , పింద సమయంలో వాడడం వల్ల పూత రాలకుండా ఉంటుందని, దీనిని వాడటం వల్ల మినుము పంటకాలం 10 రోజులకు పెరుగుతుందని , దీని వలన దిగుబడులు పెరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ బావిశెట్టి ప్రభాకర రావు , ఇండో లైఫ్ కంపెనీ పంపిణీదారులు బండి నరసింహా రావు ,ఇండో లైఫ్ ఏరియా కోఆర్డినేటర్ కొండవీటి సురేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాలకు టిడిపి వినతిపత్రాలు



అవనిగడ్డలో...



మోపిదేవిలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ భావ ప్రకటన స్వేచ్ఛపై దాడులు చేయడానికి నిరసిస్తూ చంద్రబాబు నాయుడు రోడ్ షోను అడ్డుకోవటాన్ని నిరసిస్తూ అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సీతా ఎలంక వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మూడున్నర ఏళ్ల నుండి ఆంధ్రప్రదేశ్ లో అడుగడుగున రాజ్యాంగం వలన చట్టాల ధిక్కరణ జరుగుతుందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాస్తూ సామాన్య ప్రజల నుండి ప్రతిపక్ష నేతల వరకు అందర్నీ వేధింపులకు గురి చేస్తుందని ప్రభుత్వ వైఫల్యాలు అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులతో వేధిస్తోంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించకుండా జీవో నెంబర్ వన్ తెచ్చి నియంతత్వంగా వ్యవహరిస్తుందన్నారు. అందువల్ల ఈ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నిరసన తెలుపుతున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రీ వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు కార్యదర్శి కక్ర సుధాకర్ బం డే రాఘవ మాచవరపు ఘంటసాల రాజమోహన్రావు ఆదినారాయణ లుక్కా శ్రీనివాసరావు ఎలవర్తి చిన్న బర్మా శ్రీనివాసరావు మెగావత్ గోపి చెన్ను గాంధీ తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం బాధాకరం :టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : అనపర్తిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు పోలీసులు శతవిధాల ప్రయత్నించడం బాధాకరమని టిడిపి పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీలు అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది పోలీసులు వైకాపా కార్యకర్తల్లాగా పనిచేస్తున్నారన్నారు. పోలీసులు చంద్రబాబు పర్యటన అడ్డుకున్నప్పటికి పార్టీ కార్యకర్తలు అండగా నిలవడం వల్ల చంద్రబాబు పర్యటన విజయవంతం అయిందన్నారు.

తెలుగురైతు విభాగం ఖండన : చంద్రబాబు పర్యటనను అడ్డుకునేందుకు కొంత మంది పోలీసులు ఎన్ని కుట్రలతో ప్రయత్నించినప్పటికీ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసులను అడ్డుకొని చంద్రబాబు పర్యటన విజయవంతం చేశారని తెలుగురైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకీ తెలుగుదేశం పార్టీపై ప్రజాదరణ పెరగడంతో అది చూసి ఓర్వలేని వైకాపా ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

ప్రజాశక్తి-మోపిదేవి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడానికి నిరసనగా శనివారం మోపిదేవి ప్రజాశక్తి నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా పాలన నడుస్తుందని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే సూచనలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హక్కులను ప్రతిపక్షాల గొంతులను అణిచివేసే అధికార పార్టీ నిరంకుశ వైఖరిని ఖండించారు.ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల పార్టీ అధ్యక్షుడు నడకుదిటి జనార్ధవరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, రాష్ట్రఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పోలిమెట్ల ఏసుబాబు, కొక్కిలి గడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జంపింగ్ పదం చంద్రబాబుకు వర్తిస్తుంది

- గన్నవరం ఎంఎల్ఎ వంశీమోహన్

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడలో పట్టాభి అనే వ్యక్తి తాను జంపింగ్ జపాంగ్ అని చెబుతోందని, రాష్ట్ర రాజకీయాల్లో నిజం చెప్పాలంటే జంపింగ్ జపాంగ్ అనే పదం చంద్రబాబు నాయుడుకి వర్తిస్తుందని గన్నవరం ఎంఎల్ఎ వల్లభనేని వంశీ అన్నారు. శనివారం ఆయన గన్నవరంలో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 1978 లో కాంగ్రెస్ పార్టీలో ఇందిరా గాంధీ టిక్కెట్ ఇస్తే గెలుపొంది, మంత్రి పదవి కూడా చేసి ఆ తర్వాత టిడిపిలోకి జంప్ అయ్యాడన్నారు. అలాగే 2014 ఎన్నికల తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదులో నోటు ఓటు కేసులో ఇరుక్కుని కృష్ణా నది కరకట్ట మీదకి జంప్ అయ్యాడు. ఇంతకంటే జంపింగ్ జపాంగ్ ఇంకొకడు ఉంటాడా? అని చెప్పాలన్నారు. 2019 ఎన్నికల తర్వాత హైదరాబాద్ వెళ్ళిపోయి ఇల్లు కట్టుకొన్న జంపింగ్ జపాంగ్ చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. తాను తెలుగుదేశం సింబల్ మీద గెలిచి వైసీపీలోకి జంప్ అయిన మాట నిజమే, అయితే జంపింగ్ విషయంలో చంద్రబాబు కంటే తాను చిన్నవాడినని అన్నారు. లోకేష్ బొమ్మ పెట్టుకుని గెలిచారని పట్టాభి చెబుతున్నాడని, మంగళగిరిలో గెలవలేని వాడి ఫోటో పెట్టుకుని తాను ఎలా గెలుస్తానని దుయ్యబట్టారు. పట్టాభి విజయవాడలో కూర్చుని లోకేష్ సైగ చేస్తే గన్నవరంలో పోటీ చేసి వంశీ చరిత్రకు క్లోజింగ్ పలుకుతానని ఊకదంపుడు ప్రకటనలు చేయడం కాదని, గన్నవరం వస్తే తెలుస్తుంది ఏం జరుగుతుందో అని వంశీ హెచ్చరించారు.

పత్తిపాటికి సన్మానం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ విధి విధానాలను రాష్ట్రవ్యాప్తంగా తెలియజేస్తూ పర్యటన ప్రారంభించిన ప్రత్తిపాటి బాలబాలాజీని శనివారం మచిలీపట్నంలో జనసేన పార్టీ నాయకులు అభినందించారు. రాబోయే ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలి అంటూ, ప్రజా సమస్యల పట్ల అర్జీలు తీసుకుంటూ సంబంధిత అధికారులకు పంపుతూ జనసేన పార్టీ గుర్తును ధరించి విన్నత ప్రచారం చేయిస్తున్న బాల బాలాజీ సేవలు అభినందనీయమని జనసేన పార్టీ నాయకులు బండి రామకష్ణ, లంకిశెట్టి బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ ప్రత్తిపాటి నీ శాలువాతో సన్మానించి అభినందించారు. నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు, డివిజన్ ఇన్చార్జి గుణం వాసు, న్యాయవాది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతలపై విమర్శలకు దిగటం సిగ్గుచేటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ఏడాది రోడ్డు ప్రమాదంలో చింతలమడుగు చెందిన ఐదుగురు వ్యక్తులు చనిపోగా దాదాపు 20 మంది వరకు గాయాలపాలై 9 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలుగుదేశం పార్టీ నేతలపై విమర్శలకు దిగటం సిగ్గుచేటైన విషయమని ఆ పార్టీ నాయకులు విమర్శించారు. గాంధీ క్షేత్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవల పెడన నియోజకవర్గ ప్రయాణికులు బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదానికి గురైన వెంటనే అక్కడి ఎమ్మెల్యే మంత్రి జోగి రమేష్ ఎక్స్‌షియా ప్రకటించారని కానీ అవనిగడ్డ నియోజకవర్గంలో చింతల మెడ వాసులకు రోడ్డు ప్రమాదం జరిగి తొమ్మిది నెలలు గడుస్తున్నా నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంకా ప్రయత్నం దగ్గరే ఉన్నారన్నారు. అవనిగడ్డ సీఎం సభ నిర్వహించిన డిగ్రీ కళాశాల మైదానం ఎప్పటికీ వాకర్స్ నడిచేందుకు వీలుకాని స్థితిలోనే ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పుకోవడానికి ఒక రోడ్డు అయినా వేశారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్నది కేవలం శంకుస్థాపనలు మాత్రమేనని, ఏది పూర్తి చేసే పరిస్థితి లేదన్నారు గోడలతో కనిపిస్తున్న సచివాలయం కోడూరు అవనిగడ్డ రహదారి ఎదురు మొండి వారధి నిర్మాణం చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అందువల్ల చింతలమడ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో వారికోసం ప్రజా ఉద్యమం చేపట్టవలసి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు ,మద్దూరి కాంతారావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


యనమలకుదురులో యాత్రికుల రద్దీ

కృష్ణానదిలో స్నానం చేస్తున్న యాత్రికులు



శైవ క్షేత్రాలు కిటకిట



ప్రజాశక్తి-వన్‌టౌన్: మహాశివరాత్రి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లాలోని శైవక్షేత్రాలు శనివారం యాత్రికులతో కిటకిటలాడాయి. వన్‌టౌన్‌లోని పాత శివాలయంకు తెల్లవారుజాము నుండే వేలాది మంది యాత్రికులు తరలివచ్చారు. దీంతో ఆ ప్రాంత ట్రాఫిక్‌తో రద్దీమయంగా మారిపోయింది. పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు ఆలయ ఇఓ హేమలతాదేవి స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శివ కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. శ్రీ మల్లేశ్వర స్వామి వారిని యాత్రికులు దర్శించుకునేందుకు దేవాలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం కూడా మల్లేశ్వర స్వామి దర్శనం ఉంటుందని దేవస్థానం అధికారులు తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఇఓ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించారు. దుర్గాఘాట్, సీతమ్మవారి పాదాలు, పున్నమిఘాట్‌లలో నదీ స్నానం, జల్లు స్నానాల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొత్తపేట సైకం వారివీధిలో వున్న శ్రీగంగా పార్వతీసమేత శ్రీదర్భేశ్వరస్వామి వార్ల ఆలయం యాత్రికులతో కిటకిటలాడింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ల జయప్రకాష్ ఆధ్వర్యంలో ప్రసాదాలను పంపిణీ చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త తమ్మిన యగ్నేశ్వరరావు (మారుతీ) - సోనియా దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్లలోని శివసాయి క్షేత్రం, పరిటాల, గొట్టుముక్కల, పేరకలపాడు, కీసర, గని ఆత్కూరు, మున్నలూరు, పెండ్యాల తదితర గ్రామాల్లో శైవక్షేత్రాలను యాత్రీకులు దర్శించుకుని పూజలు చేశారు. చెవిటికల్లు శివాలయం వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులు యాత్రికులకు మజ్జిగ, మంచినీరు, ప్రసాదం అందజేశారు. అయితే జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయకపోవడంతో యాత్రికులు ఇబ్బందులు పడ్డారు. నది ఒడ్డున పిండ ప్రదానం కోసం అధికారులు మొక్కుబడిగా టెంటు వేయించి చేతులు దులుపుకున్నారని యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-మైలవరం:** వెల్వడంలోని బాలకోటేశ్వర స్వామి ఆలయానికి యాత్రికులు పోటెత్తారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** పవిత్ర సంగమం వద్ద తెల్లవారుజామున మూడు గంటల నుండే యాత్రికులు తరలివచ్చి స్నానాలు చేశారు. నీటి ప్రవాహం లేక నీరు మురికిగా ఉండటంతో యాత్రికులు అసహనం వ్యక్తం చేశారు. జనసేన నాయకులు యాత్రికులకు అల్పాహారం, కాఫీ, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బత్తిన శ్రీనివాసరావు, మైలవరం నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహన్‌రావు, చెరుకుమల్లి సురేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** మండల కేంద్రంలోని స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి ఆలయంలో తెల్లవారుజాము నుండి యాత్రికులు బారులు తీరారు. ఆలయ అర్చకులు రేలంగి భాస్కర్‌రావుశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **ప్రజాశక్తి-నందిగామ:** గొల్లమూడి, సోమవరం, పల్లగిరి, రాఘవాపురం శైవ క్షేత్రాలు యాత్రికులతో కిటకిటలాడాయి. దాములూరు కూడలిలో సంగమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తెలుగు ఉభయ రాష్ట్రాల నుంచి యాత్రికులు తరలివచ్చారు. కూడలి త్రివేణి సంగమంలో యాత్రికులు స్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనురాధ, ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్, ఆలయ కమిటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు ఏర్పాట్లు పరివేక్షించారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సంగమేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునేటి తీరాన గల భవాని శంకర్ స్వామి, విజ్ఞాన నందీశ్వర మహాలింగేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** ముక్త్యాల గ్రామంలోశ్రీ భవాని ముక్తేశ్వర స్వామి ఆలయం, శ్రీ కోటి లింగ హరిహర మహా క్షేత్రంలో కామాక్షి సమేత పంచముఖ అమృత లింగేశ్వర స్వామి ఆలయాలు కిటకిటలాడాయి. కోటి లింగాలలో శివలింగాలను ప్రతిష్ట చేశారు. జగ్గయ్యపేట నుండి ముక్త్యాల వరకు ఏపీఎస్ఆర్టీసీ వారు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు. జగ్గయ్యపేట సీఐ అడపా నాగమురళి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** లింగాల, ఇందుగుపల్లి, భీమవరం గ్రామాల్లో శివాలయాలు కిటకిటలాడాయి. భీమవరం, లింగాల గ్రామాల్లో దేవాలయాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. వత్సవాయి ఎస్ఐ అభిమన్యు బందోబస్తు నిర్వహించారు.

అరకొర ఏర్పాట్లతో యాత్రికులకు ఇబ్బందులు


ముక్త్యాల వద్ద యాత్రికులు


మైలవరంలో...


వత్సవాయిలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను


యనమలకుదురులో...

దుర్గగుడిలో అలరించిన నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మపథంలో భాగంగా దుర్గగుడి వేదికపై శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ నేతృతంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీ కనకదుర్గా నృత్యమందిర్ నిర్వాహకులు వైఎస్‌విఎన్ అనూరాధ తన కళా బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శనలు, భరత నాట్యం, ఆంధ్ర నృత్యంతో అలరించారు. 'వినాయక కౌత్వం', 'సాయి వివాయనవే', 'సంగీత సామ్రాజ్య', 'పలుకే బంగారమాయె', 'ముద్దుగారె', 'శివలీలలు' వంటి కీర్తనలకు పలువురు చిన్నారులు తమ ప్రతిభను కనబర్చి అలరించారు. శ్రీ కనకదుర్గా నృత్యమందిర్‌కి చెందిన ఎంఎన్ఎస్ భార్గవి, జె.కనిష్క, బి.నయోనిక, జి.జ్ఞాన సమన్విత, డి.ఉన్మేష, కె.కావ్య, కె.దేవి, డి.హవిష్రశ్రీ, పి.తన్మయి, ఎస్.రిజుత, ఎం.భావన, ఎన్.రిషిత, ఎం.ప్రణీతలు దుర్గగుడి వేదికపై తమ నృత్య ప్రదర్శనలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఇఓ భ్రమరాంబ పర్యవేక్షించారు.


వన్‌టౌన్ పాత శివాలయంలో...





పెదకళ్లేపల్లికి పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి-మోపిదేవి : మహా శివరాత్రి పర్వతాన్ని పురస్కరించుకుని దక్షిణకాశీగా పేరుగాంచిన మోపిదేవి మండల పరిధిలోని పెద్దకళ్ళేపల్లి గ్రామానికి భక్తులు పోటెత్తారు. శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు కష్ణా నదితీరానికి చేరుకుని పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం పితదేవతలకు పిండ ప్రధానలు నిర్వహించారు. అక్కడినుంచి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో క్యూ లైన్ లో వద్ధులు, చిన్నారులు ఇబ్బందులు గురయ్యారు. స్వామివారికి అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఏసీ ఎన్.ఎస్ చక్రధర్ రావు పర్యవేక్షించగా జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా అవనిగడ్డ డిఎస్పి మహబూబ్ బాషా పర్యవేక్షణలో చల్లపల్లి అవనిగడ్డ సిఐలు, ఆరు మండలాల ఎస్ఐలు శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి గోపాలకష్ణరావు

మండల కేంద్రమైన మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకష్ణారావు దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన న్యాయమూర్తికి ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో న్యాయమూర్తి పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకొనగా ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి ఆలయ సూపర్నెండెంట్ బొప్పన సత్యనారాయణ చిత్రపటాన్ని అందజేసి, ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి కె విజయకళ్యాని, మొవ్వ జూనియర్ సివిల్ జడ్జి రాజన్ ఉదయ ప్రకాష్, తాసిల్దార్ కూరపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఉచితంగా కూల్ డ్రింక్స్ పంపిణీ

కోనేరు వెంకట్రామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కోనేరు సరోజిని ఆధ్వర్యంలో మహా శివరాత్రి కి వెళ్లే భక్తులకు ఉచితంగా కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. మండల పరిధిలోని వెంకటాపురంలో ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని చల్లపల్లి సీఐ భీమేశ్వర రవికుమార్ ప్రారంభించారు. దక్షిణ కాశీ పెదకళ్ళేపల్లి శ్రీ దుర్గానాగేశ్వర స్వామి క్షేత్రానికి వెళ్లి వచ్చే భక్తులకు కూల్ డ్రింక్స్ బాటిల్స్ ను అందచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, కోనేరు బలరాం తదితరులు పాల్గొన్నారు. అలాగే మహా శివరాత్రి వేడుకలకు పెదకళ్లేపల్లి క్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తులకు యాసం చిట్టిబాబు పదిహేను సంవత్సరాల నుండి మజ్జిగ పంపిణీ చేస్తుండటం ప్రశంసనీయమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) అన్నారు. పెదకళ్లేపల్లి దేవస్థానం వద్ద టీడీపీ నాయకులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా, మండలి రాజా ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు దంపతులు



హైకోర్టు న్యాయమూర్తికి చిత్రపటం అందిస్తున్న దృశ్యం



కూల్‌డ్రింక్ షాప్‌ను ప్రారంభిస్తున్న సిఐ



శ్రీకాకుళంలో అన్న సమారాధన

- ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జున స్వామికి ప్రత్యేక అభిషేకాలు

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జున స్వామి వారికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని శనివారం ఉదయం ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారిని దర్శించుకోగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వర్ణ వెంకటేశ్వరరావు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించగా, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రావూరి శ్రీనివాసరావు, ఆలయ ఈవో సిహెచ్.సుధాకర్ రావు భక్తులకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం దాతల సహకారంతో 1700 మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వెండివస్తువు బహూకరిస్తున్న దృశ్యం

వెండి వస్తువు బహూకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మహాశివరాత్రి సందర్భంగా స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి క్లబ్ చైర్మన్ కొల్లిపర అనసూయ వెండి వస్తువును బహూకరించారు. అలాగే నెలకు 200 రూపాయలు చొప్పున ఐదుగురు నిరుపేదలకు పెన్షన్లు అందచేశారు. స్థానిక సెంటర్లో కామధేను ఆటోమొబైల్ షాపు వద్ద వందమందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అధ్యక్షులు చిత్తూరు శ్రీనివాసరావు, తక్షణ మాజీ అధ్యక్షులు బచ్చు వెంకట సుదర్శన్, కార్యదర్శి చిట్టూరి కామేశ్వరి, కోశాధికారి మల్లేశ్వరి వాసియన్లు పాల్గొన్నారు.

ఐలూరు దేవాలయంలో రద్దీ



ఐలూరులో భక్తుల రద్దీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : దక్షిణ కాశీగా వెలుగొందు తున్న ఐలూరు శ్రీ రఘునాయక రామేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తజన సందోహంతో ఐలూరు కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు కృష్ణా నది పాయలో, ప్రత్యేకంగా మోటారు బోర్ల ద్వారా ఏర్పాటుచేసిన జల్లు స్నానాలలో పుణ్యస్నానాలు ఆచరించి, పితదేవతలకు పిండ ప్రదానాలు అర్పించారు. రఘునాయక రామేశ్వర స్వామి వారి దైవ దర్శనం చేసుకున్నారు. పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, పలువురు అధికారులు, రాజకీయ నాయకులు స్వామివార్లను ప్రత్యేకంగా దర్శించుకున్నారు. జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి వారం రోజులుగా అధికారులను సమన్వయం చేసుకుంటూ శివరాత్రి పర్వదినాన్ని నిర్వహించ డానికి కావాల్సిన అనేకమైన ఏర్పాట్లను దగ్గరుండి ఏర్పాటు చేశారు. తాసిల్దార్ కట్ట వెంకట శివయ్య, ఎంపీడీవో టి స్వర్ణలత, సీఐ కిషోర్ బాబు, తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల ఎస్ఐలు, ఆలయ ఈవో జయశ్రీ, సర్పంచి పెరటి సుజాత, కార్యదర్శి సుభాష్ కుమార్ శివరాత్రి ఏర్పాట్ల పర్యవేక్షణ,నిర్వహణలో ఉన్నారు.



శివరాత్రి వేడుకల్లో మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-కృత్తివెన్ను : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత కత్తివెన్ను మండలం గుడిదిబ్బ గ్రామంలోని నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహెూత్సవాలో నియోజకవర్గ ప్రజాప్రతి నిధుల, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు



మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లిలో భక్తుల రద్దీ





అవనిగడ్డలో పులిహోర పంపిణీ చేస్తున్న ఎంఎల్ఏ రమేష్‌బాబు



అవనిగడ్డలో భక్తుల పూజలు



తోట్లవల్లూరు మండలం ఐలూరులో భక్తుల కోలాహలం



ఉత్సాహంగా శివరాత్రి సంబరాలు



సత్యనారాయణపురంలో జరిగిన సంబరాల్లో మహిళలు, చిన్నారులు



సత్యనారాయణపురంలో బహుమతులు అందిస్తున్న సిహెచ్.బాబూరావు, సత్యనారాయణమూర్తి, గండూరి మహేష్ తదితరులు





ప్రజాశక్తి - విజయవాడ

శివరాత్రి కళారూపాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి శివరాత్రి సంబరాలు పేరుతో కళారూపాల ప్రదర్శనలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ సంబరాల్లో ముఖ్య అతిథులుగా విజయవాడ నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ సిహెచ్.బాబూరావు, 33వ డివిజన్ కార్పొరేటర్ వివిఎస్‌బిఎస్.సత్యనారాయణ మూర్తి, 33వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గండూరి మహేష్ పాల్గొన్నారు. విజయవాడ సత్యనారాయణపురం గిరివీధి వినాయకుడి గుడి సమీపంలోని గల శ్రావణి అపార్ట్‌మెంట్స్ వద్ద జరిగిన ఈ సంబరాల్లో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అలాగే ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలంలోని కొండ పర్వ గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లేశ్వర స్వామి కళ్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది సందర్శకులు పోటెత్తారు. పోలీసు బందోబస్తు మధ్య కణ్యాణోత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. నూజివీడు పరిసర ప్రాంత జమీందారులు ఆంగ్లేయులతో బొబ్బిలి యుద్ధం జరిగిందని కొండపర్వ గ్రామానికి పూర్వపు చరిత్ర ఉందని, అప్పటి రాజు సంధి ఏర్పరచుకొని వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ప్రతి 40 ఏళ్లకొకసారి విగ్రహ ప్రతిష్టలు వంశపారంపర్యంగా నిర్వహిస్తున్నారు.

'బొమ్మరిల్లు' కవితా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఘంటా విజయ్ కుమార్ తాజా రచన 'బొమ్మరిల్లు' (అరుదైన ఛాయాచిత్రాలకు పదునైన కవితా నీరాజనం) కవితా సంపుటిని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్టు వ్యవస్థాపకులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్ శనివారం ఆవిష్కరించారు. విజయవాడ కష్ణానది ఒడ్డున ప్రకాశం బ్యారేజీపై జరిగిన ఈ కార్యక్రమంలో నాగరాజన్ మాట్లాడుతూ ఈ చిరుపుస్తకంలో ఎన్నో అరుదైన ఛాయాచిత్రాలున్నాయని, వాటికి ఎంతో పదునైన కవితా వాక్యాలు కవి ఘంటా విజయ్ కుమార్ రాశారని అన్నారు. ఇందులో పొట్టకూటి కోసం గాంధీ వేషంతో కూడళ్లలో భిక్షమెత్తుకునే వేషధారుల ఛాయాచిత్రం కూడా ఉందన్నారు. పుస్తక రచయిత డాక్టర్ ఘంటా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫేస్ బుక్‌లో తాను అప్పుడప్పుడూ రాసుకున్న ఫొటో కవితలన్నీ కలిపి ఒక పుస్తకంగా తీసుకొచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు కుర్రా సురేష్బాబు, గాంధీ దేశం ట్రస్టు బాధ్యులు కుమారి భారతి పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

త్వరలో తూర్పు బైపాస్‌కు శ్రీకారం

ఒక ఫ్లైఓవర్, 2 ఇంటర్ ఛేంజ్‌లు నిర్మించేలా ప్రతిపాదిస్తున్నారు. ఈ రహదారి కృష్ణాజిల్లాలో ఉంగుటూరు, గన్నవరం, కంకిపాడు, తోట్లవల్లూరు, పెనమలూరు, ఉయ్యూరు మండలాల్లోని ఆత్కూరు, పెదఅవుటపల్లి, అల్లాపురం, బూతిమిల్లిపాడు, తెన్నేరు, తరిగొప్పుల, మారేడుమాక, కోమటిగుంట, మానికొండ, కోలవెన్ను, దావులూరు, నెప్పల్లి, చలివేంద్రపాలెం, బొడ్డపాడు, రొయ్యూరు గ్రామాల మీదుగా వెళ్లనుంది. అక్కడి నుంచి కృష్ణానది వంతెన దాటిన తర్వాత గుంటూరు జిల్లాలోని కొల్లిపర, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని వల్లభాపురం, పేరకలపూడి, చుక్కపల్లివారిపాలెం, మోరంపూడి, చిలువూరు, తుమ్మపూడి, చినకాకాని, కాజ గ్రామాల మీదగా ఎన్‌హెచ్-16లో కలుస్తుంది. తరిగొప్పుల, మోరంపూడిల వద్ద రైల్వేలైన్లు, దావులూరు వద్ద మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి మీదగా తూర్పుబైపాస్ వెళ్లేలా ఎలైన్‌మెంటు రూపొందించారు.

గృహ నిర్మాణాల లక్ష్యం నెరవేరేనా?

మోడల్ లే అవుట్లో మొత్తం 3,995 ఇళ్ల నిర్మాణాలకుగాను 2,548 ఇళ్లు బిలో బేస్‌మెంట్ స్థాయిలో, 1,076 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో, 81 ఇళ్లు రూఫ్ లెవల్లో, 187 ఇళ్లు రూఫ్ కాస్ట్ లెవల్లో ఉన్నాయి. సాక్షాత్తూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించినా ఫలితం లేకుండా పోతోంది. వీటి నిర్మాణం మందకొడిగా సాగుతోంది. నిర్మాణ వ్యయం అధికంగా ఉండటంతో ఎక్కడ ఇళ్లు అక్కడే నిలిచిపోయాయి. ఇదిలా వుండగా, ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీలోని రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. దీంతో నిర్మాణాలు మరింత మందగించాయి.

పెరిగిన అంచనా వ్యయం

గహ నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు బ్యాంకుల నుంచి అదనంగా రూ.35 వేల రుణం మంజూరు చేయించారు. ఆ లెక్కన ప్రభుత్వం మంజూరు చేసే రూ.1.80 లక్షలు, అదనపు రుణం రూ.35 వేలతో మొత్తం రూ.2.15 లక్షలు అవుతోంది. అయినప్పటికీ నిర్మాణానికి రూ.6 లక్షల వరకు ఖర్చువుతుండటంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలపై అంతగా దష్టి సారించడం లేదు. మరోవైపు కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన అంతంత మాత్రంగానే ఉండటంతో ఆ ప్రభావం ఇళ్ల నిర్మాణాలపై పడింది. నిధులు సకాలంలో మంజూరు చేయాలని, రుణ పరపతి పెంచాలని లబ్ధిదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

అపశృతి

గుండంలో జారిపడి మునిగిపోయాడు. చుట్టుపక్కల వారు వచ్చి బయటికి తీశారు. వెంటనే తోట్లవల్లూరు పిహెచ్‌సికి, అక్కడి నుండి ఉయ్యూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే చరణ్ అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. చరణ్ ఉయ్యూరు కెసిపి కర్మాగారంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అండదండగా ఉండాల్సిన యువకుడు మత్యువాతకు గురికావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంతో కన్నీరు మున్నీరయ్యారు.

ఆకట్టుకున్న ప్రభలు

ప్రజాశక్తి- అవనిగడ్డ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ మండలంలోని పలు శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. మండల పరిధిలోని పాత హెడ్లంక గ్రామంలో వేంచేసియున్న బాలకోటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవాలలో శనివారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అవనిగడ్డ పరిసర ప్రాంతాలకు సంబంధించిన వారే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు వచ్చి కృష్ణా నదిలో స్నానమాచరించి ఆలయానికి తమతో తీసుకువచ్చిన పశువులను కూడా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా గత 20 ఏళ్లలో లేని విధంగా పెద్ద ఎత్తున ప్రభలు కట్టి డప్పు వాయిద్యాలతో మేళతాళా లు ఆటపాటలతో ప్రభలను ఆలయం చుట్టూ తిప్పి బుక్కులు చెల్లించుకోగా ఈ ప్రదర్శనలు ఆలయానికి వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాగా అనేక స్వచ్ఛంద సేవా సంస్థల వారు రాజకీయ పార్టీల వారు ఆలయానికి వచ్చిన భక్తులకు మంచినీళ్లు మజ్జిగ పులిహోర పట్నాలు అందజేశారు. వైసీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పులిహార పంపిణీ శిబిరాన్ని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆయన సతీమణి కెప్టెన్ లక్ష్మి భక్తులకు పులిహోర మజ్జిగ అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, దేవాలయ చైర్మన్ సైకం ముక్తేశ్వరరావు, మాజీ సర్పంచ్ సైకం బాబురావు, గ్రామ కన్వీనర్ మునిపల్లి రమేష్, వేకనూరు ఎంపిటిసి ఓ్రై నరేష్ బాబు, వైసీపీ నాయకులు మునిపల్లి వెంకటేశ్వరరావు, బద్రి తదితరులు పాల్గొన్నారు కాగా డీఎస్పీ ఆదేశాల మేరకు సీఐ జీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శాంతి భద్రతలను పర్యవేక్షించగా ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు స్నాన ఘట్టాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు అసౌకర్యం కరక్కుండా వైద్య సిబ్బంది శిబిరం ఏర్పాటు చేయగా ఆలయ ఈవో పి సీతారామయ్య ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. వీరితోపాటు గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం గ్రామస్తులు ఉత్సవ ఏర్పాట్లను నిర్వహించారు



శనైశ్చరునికి తైలాభిషేకాలు



ప్రజాశక్తి - మొవ్వ : శని త్రయోదశి సందర్భంగా శనివారం నవగ్రహాలు కొలువైన దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచి శనీశ్వరునికి తైలాభిషేకాలు, నల్లనువ్వులతో విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీనిలో భాగంగానే కూచిపూడి లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గల నవగ్రహ మండపంలో దేవాలయ కమిటీ, అర్చకులు వేరువేరుగా అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు కొనసాగించారు. మాఘ బహుళత్రయోదశి (అమావాస్య ముందు) శనివారంకూడా కలిసి రావటంతో దీనికి ఎంతో ప్రత్యేకత సంతరించుకుంది. శనివారం త్రయోదశి, చతుర్దశి కలసి ఒకేరోజు రావడం, అదే రోజు మహాశివరాత్రి కూడా కావడం అరుదైన సంఘటనని పండితులు వివరించారు. కూచిపూడి దేవాలయంలో జరిగిన ఈ పూజలలో కూచిపూడి, పెదపూడి, భట్ల పెనుమద్రు, యద్దనపూడి, పెడసనగల్లు తదితరు గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి నవగ్రహాల పూజలలో పాల్గొన్నారు. అలాగే పెడసనగలు శ్రీవెంకటేశ్వర ఆలయంలో, కూచిపూడి శ్రీ రామాలయంలో, మొవ్వ, గూడపాడు, పెదపూడి, అయ్యంకి, చినముత్తేవి, నిడుమోలు, కాజ, కోసూరు, మొవ్వపాలెం, గ్రామాలలోని నవగ్రహ మండపాలలో శనీశ్వరునికి అభిషేకాలు విస్తతంగా జరిగాయి.

కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పులిహార ,మజ్జిగ పంపిణీ

మహాశివరాత్రి సందర్భంగా కూచిపూడి రోటరీ క్లబ్ , జనతా గ్యారేజ్ ఫ్రెండ్ సర్కిల్.ల సంయుక్త ఆధ్వర్యంలో కూచిపూడి లోని బార్లపూడి రోడ్ లో శనివారం బాటసారులకు, భక్తులకు చల్లని మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. కూచిపూడి నుంచి ఐలూరు బస్సులో వెళ్లే ప్రయాణికులకు, ఆటోలు, ప్రైవేటు వాహనాలు ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులను ఆపి మరీ అందజేశారు. 100 కిలోల పులిహోర, 200 లీటర్లుకు పైగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బీహెచ్, వి. ఆర్.ఎస్ . సాయి, పాగోలు రమేష్ బాబు, కోశాధికారి కోనేరు మంజునాథ్, సభ్యులు పామర్తి గోపి, చెరుకు గోపి, వీరాబత్తిన రవి, బోలెంశివ, సూరపనేని సుధాకర్, లతోపాటు జనతా గ్యారేజ్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

శ్రీ దుర్గా కోటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కే కొత్తపాలెం గ్రామంలో కష్ణా నది తీరంలో వేంచేసియున్న శ్రీ దుర్గా కోటేశ్వర స్వామి వారి దేవస్థానానికి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు ముఖ్యంగా మహిళా భక్తులు దేవస్థానానికి వచ్చి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు చుట్టుప్రక్కల ప్రజలు పితదేవతలకు పిండ ప్రదానాలు సమర్పించి, శ్రీ స్వామివారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రోర్చనల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు రామిశెట్టి రామకష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షులు చందన రామచంద్రయ్య లతోపాటు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. దేవస్థానానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.





చిక్కవరం కొండపై యాత్రికుల సందడి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిక్కవరం గ్రామ పరిధిలోని కొండపై ప్రముఖ దేవాలయంగా విరాజిల్లుతున్న శ్రీ బ్రహ్మయ్య లింగేశ్వర స్వామి గుడి వద్ద శనివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ అన్నే లక్ష్మణరావు స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు జరిపించారు. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాల తోపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపారు. అదేవిధంగా కేసరపల్లి శివాలయం, గన్నవరం కోనయ్య చెరువు వద్ద ఉన్న శివాలయం లో శివరాత్రి ఉత్సవాలను కన్నుల పండుగ జరిపారు. వందలాదిమందికి అన్న సమారాధన కార్యక్రమం చేశారు. ఉదయం నుంచి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

'బాధితులను ఆదుకోకపోతే ఎంఎల్ఎ ఇంటిని ముట్టడిస్తాం'

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత సంవత్సరం చల్లపల్లి కసానగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులుగా మారి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న చింతలమడ ప్రమాద బాధితులను ఆదుకోకుంటే ప్రజా ఉద్యమం చేపట్టడంతో పాటు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు హెచ్చరించారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ నాయకులు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన నాటినుండి మరణించిన వారు మరణించగా క్షతగాత్రులు పనులు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపట్టిన వారికి న్యాయం జరిగేలా పార్టీ తరపున పోరాడుతామని హెచ్చరించారు. దళితుల ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన ఎమ్మెల్యే రమేష్ బాబు దళితుల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని ఇప్పటివరకు వారి సమస్యలను కనీసం ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్లలేదంటే ఎస్సీలు అంటే ఆయనకు ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. అందువల్ల వెంటనే చింతలమడ ఎస్సీల సమస్యను ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి వారికి నష్టపరిహారం ఇప్పించుకుంటే త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాలతో కలిసి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మండల కార్యదర్శి కర్ర సుధాకర్, గుంటూరు వినయ్ లు పాల్గొన్నారు

సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది : డిఎస్పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్



బందరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఫిబ్రవరి 18 నుండి మార్చి 19 వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని డిఎస్పీ మాసూం బాషా తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయం నుండి శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు, నిరసన దీక్షలు, బహిరంగ ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. అలాంటి కార్యక్రమాలు నిర్వహించ ́దలచిన వ్యక్తులు ముందుగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోలీసుల అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపడితే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు.



గుడివాడలో రద్దీ

ప్రజాశక్తి-గుడివాడ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం తెల్లవారుజాము నుండి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివ క్షేత్రాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భీమేశ్వరస్వామి ఆలయం, గౌరీశంకరస్వామి దేవస్థానంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామివారికి అర్చకులు విశిష్ట అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. భక్తులు భారీఎత్తున శివలింగానికి అభిషేకాలు నిర్వహించడం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నటరాజన్ షణ్ముగం, ఆలయ పాలకవర్గ సభ్యులు, దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

కోటేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం యార్లగడ్డలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని శ్రీ నాగమల్లి కోటేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో విస్తత ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని నాగపుట్టలో పాలు పోసి పసుపు కుంకుమలు సమర్పించారు. పశు పోషకులు తమ ఆలమందలతో ప్రదక్షిణలు చేశారు. శివరాత్రి సందర్భంగా పంచముఖ ఆంజనేయ స్వామి గుడి దగ్గర గోవాడ చంటి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 1500 మంది భక్తులకు పులిహోర పొట్లాలు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గోవాడ సుబ్రహ్మణ్యేశ్వర రావు(చంటి) రావి రవి, అబ్దుల్ జబ్బార్, సిహెచ్గం.గాభవాని, మేక శివ నాగేశ్వరరావు, ఫణి, గువ్వ బత్తిన నాగేశ్వరరావు, తుపాకుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

భక్తులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : మహాశివరాత్రి సందర్భంగా చల్లపల్లిలో శనివారం జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. కోట మలుపు సెంటరులో రెండు వేల మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కష్ణ, పట్టణ జనసేన అధ్యక్షులు ముత్యాల ప్రసాద్, నాయకులు బొందలపాటి ప్రసాద్, బొందలపాటి వీరబాబు, గోళ్ళ ప్రసాద్, తోట మురళీకష్ణ, ఉరిమి మణికాంత్, సోమిశెట్టి సూరిబాబు, పసుపులేటి రవికుమార్, సూదాని నందగోపాల్, కోనేరు శ్రీనివాస్ పాల్గొన్నారు.









వార్త మెయిన్ పేజీలో

ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తకాల ఆవిష్కరణ సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి మాణిక్య వరప్రసాద్



ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు



మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్.శర్మ



ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్

సందర్శకుల వెల్లువ

నేడు పుస్తక మహోత్సవం ముగింపు సభ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న పుస్తక మహోత్సవ్‌లో శనివారం సెలవు రోజు కావడంతో పెద్ద సంఖ్యలో పుస్తక ప్రియులు, సందర్శకులు పాల్గొన్నారు. పుస్తక మహోత్సవ్‌కు ఆదివారం చివరి రోజు కావడంతో పెద్ద సంఖ్యలో పుస్తక ప్రియులు పాల్గోనున్నారు. శనివారం సాయంత్రం పుస్తక మహక్షత్సవ్‌లోని సాహత్య వేదికపై పలు సాహిత్య కార్యక్రమాలు జరగ్గా ప్రతిభా వేదికపై విద్యార్థుల కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. సాహిత్య వేదికపై అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా నూతన జాతీయ విద్యా విధానం – మాతృభాషలు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పంజాబ్ విశ్వవిద్యాలయం భాషాశాస్త్ర ఆచార్యులు ఆచార్య జోగాసింహ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. సాహిత్య వేదికపై తెలుగు సాహిత్యం డిజిటీకరణ – గ్రంథాలయాలు అనే అంశంపై జరిగిన సదస్సుకు రహమనుద్దీన్ అధ్యక్షత వహించగా మనసు ఫౌండేషన్ నుండి ఎం.వి. రాముడు , గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.శేషగిరిరావు, అనంతపురంకు చెందిన వైద్యులు డాక్టర్ గేయానంద్ పాల్గొని ప్రసంగించారు. ఆదివారం పుస్తక మహోత్సవం ముగింపు సభ సాయంత్రం 6 గంటలకు గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కలెక్టర్ డిల్లీరావు, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండరీకర్, పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా హాజరుకానున్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

ప్రతి విద్యార్థి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తద్వారా అవి జీవితానికి బాటలు వేస్తాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేష్‌కుమార్ అన్నారు. పుస్తక మహోత్సవంలో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాలును శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన కళాకృతులు, రోబోటిక్స్, జగనన్న



విద్యాకానుక కిట్, బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలు వంటివి పరిశీలించి విద్యార్థులను అభినందించారు. గంపలగూడెం కేజీబీవీ విద్యార్థినులు ప్రదర్శించిన నత్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ బుక్ ఫెస్ట్ నిర్వాహకులు మనోహర్ నాయుడు, లక్ష్మయ్య పాల్గొన్నారు.



హోరాహోరీగా విఎంసి క్రీడలు

క్రికెట్‌లో కమిషనర్ టీమ్, వాలీబాల్‌లో మేయర్ టీమ్ గెలుపు



ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న వివిధ ఆటలు పోటీలు రెండో రోజైన శనివారం హోరాహోరీగా ఉత్కంఠభరితంగా జరిగాయి. ముందుగా కమిషనర్ టీమ్ వర్సెస్ పిఓ యుసిడి టీంల మధ్య జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో కమిషనర్ టీమ్ విజయకేతనం ఎగరేసింది. ఈ మ్యాచ్‌లో కమిషనర్ టీం 15 ఓవర్లకు 128 పరుగులు చేసింది. వాలీబాల్ పోటీలో మేయర్ టీమ్ విన్నర్‌గా నిలవగా, ఇంజినీరింగ్ టీమ్ రన్నర్‌గా నిలిచింది. బ్యాట్‌మెంటన్‌లో ఇంజినీరింగ్ టీమ్ విన్నర్‌గా, సబ్‌కలెక్టర్ టీమ్ రన్నర్‌గా నిలబడ్డాయి. సింగిల్స్‌లో కార్పొరేటర్ విన్‌డిఎస్ మూర్తి గెలుపొందారు. డ్రాయింగ్, పెయింటింగ్, డ్యాన్స్, ఏకపాత్రాభినయం, భరతనాట్యం, కూచిపూడి పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ విఎంసి ఉద్యోగులు, అధికారులు క్రీడల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమాల్లో కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు డాన్స్‌లు వేసి అందరినీ ఉత్సాహపరిచారు.



గడపగడపలో సమస్య...!!

'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని కాస్తా అధికారిక కార్యక్రమం కింద మార్చేసి నగర కమిషనర్ దగ్గర నుంచి ఆయా విభాగాల ఉన్నతాధికారులు, సచివాలయాల పరిధిలోని ఉద్యోగులందరినీ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ప్రజాప్రతినిధుల వెంట తిప్పుకోవడంతో ప్రభుత్వ కార్యాలయాల్లోని కార్యకలాపాలు కుంటుపడే పరిస్థితి తయారైంది. వీధుల వెంట పర్యటిస్తూ 'నవరత్నాల' పేరుతో ముద్రించిన కరపత్రాన్ని ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజల చేతికందించడం, ఫొటోలు దిగడం, అక్కడ నుంచి వెళ్లిపోవడం అధికార పార్టీ కార్యక్రమంగా తయారైంది.



రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతుంది. విజయవాడ నగరపాలక సంస్థలో ఆ పార్టీ పాలకపగ్గాలు చేపట్టి రెండేళ్లు అవుతుంది. అయినా అటు ప్రజాసమస్యలు పరిష్కారంలో కానీ, ఇటు నగరాభివృద్ధికానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రతి సచివాలయం పరిధిలోని ఆయా అభివృద్ధి కార్యక్రమాలకు రూ.20 లక్షల చొప్పున కేటాయించిన నిధుల కింద పలువురు కాంట్రాక్టర్లు చేసిన పనులకు నేటికీ ఒక్క పైసా కూడా రాలేదు. సుమారు ఐదారు కోట్లు కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సి ఉన్నా దీనికి సంబంధించి ప్రభుత్వం వద్ద ఈ స్కీమ్ పద్దు కింద హెడ్ కూడా ఏర్పాటు చేయలేదని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన వందల కోట్ల పెండింగ్ నిధులను తీసుకురావడంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, నగర మేయర్, డిప్యూటీ మేయర్, అధికార పార్టీకి చెందిన నేతలు రాబట్టడంతో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేయించాల్సిన పనులను సైతం వివిధ పన్నుల ద్వారా ప్రజల నుంచి వసూలు చేసిన జనరల్ నిధులను ఖర్చు చేయడం సర్వసాధారణమైంది. గత పుష్కరాల సమయంలో రూ.461 కోట్లతో ప్రారంభించి ఎంతో ప్రాధాన్యత కలిగిన స్టామ్ వాటర్ డ్రైనేజి స్కీమ్ మధ్యలోనే ఆగిపోయి ఏళ్లు గడుస్తూ... మిగిలిన సుమారు రూ.140 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం వద్దే నిలిచిపోయినా అధికార వైసిపి ప్రజాప్రతినిధులు మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే పేపరు ప్రకటనలకే పరిమితం అయిన సిఎం ప్రత్యేక నిధులు రూ.150 కోట్లు ఎప్పటికీ విడుదలవుతాయో ప్రశ్నార్థకంగా తయారైంది. వన్‌టౌన్ స్టేడియం దగ్గర నుంచి సెంట్రల్ నియోజకవర్గంలోని మధురానగర్ ఆర్‌యుబి, అలాగే సింగ్‌నగర్ ఫ్లైఓవర్ విస్తరణ పనులు, ఇలా అనేక ప్రాజెక్టులు నిధుల సమస్యతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. కనీసంగా ప్రజాస్వామ్య యుతంగా కౌన్సిల్‌ను నిర్వహించే పరిస్థితి లేకుండా పోయింది. మార్చి నెల వస్తున్నా విఎంసి

వీక్షణం

బడ్జెట్‌పై కౌన్సిల్ నిర్వహించలేదు. ఉద్యోగులు, కార్మికులకు ఇబ్బందిగా తయారైన ఎఫ్ఆర్ఎస్ అంశంపై పలు రూపాల్లో ఆందోళనలు జరుగుతున్నా ఆ విషయంపై కనీసంగా చర్చించే పరిస్థితి లేకుండా పోయింది. మార్చి నెల రాకముందే ఎండలు మండుతున్నాయి. శివారు కాలనీలు, ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకునే చర్యలపై నేటికీ ప్లాన్ లేకుండా పోయింది. నీటి మీటర్ల అంశంపై అటు అధికార వైసిపిలో, ఇటు అధికారుల్లో అయోమయం నెలకొంది. సిపిఎం, ఇతర ప్రజాసంఘాలు చేస్తున్న ఆందోళనలు, ప్రచారం వల్ల అవగాహనకొచ్చిన ప్రజలు మధురానగర్ లాంటి ఏరియాల్లో తమకు నీటి మీటర్లు పెట్టవద్దని ఎదురు తిరుగుతున్నందున ప్రస్తుతానికి ఈ స్కీమ్‌ను నిలుపుదల చేసినట్లు విఎంసి అధికారులు చెబుతున్నారు. ఇటువంటి స్కీమ్ గురించి అధికార వైసిపి పల్లెత్తి మాట కూడా గడపగడపకూ కార్యక్రమంలో మాట్లాడక పోవడం గమనార్హం. రాబోయే ఆర్థిక సంవత్సరం విఎంసి బడ్జెట్‌లో వివిధ రూపాల్లో పన్నుల మోత మోగించడానికి ఆయా పద్దుల రూపంలో అధికారులు చిట్టాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. చెత్త పన్ను, నీటి పన్ను, పార్కు ఫీజులు, క్రీడల ఫీజులు, డిఅండ్ఒ ట్రేడ్ లైసెన్స్, యుజిడి ఛార్జీలు తదితర రూపాల్లో ప్రజలపై మోపడానికి సిద్ధమవుతున్నారు. నగరపాలక సంస్థకు రెవెన్యూ ఆదాయాల ద్వారా సంక్రమించిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం సిడిఎంఎ ద్వారా తరలించుకుపోతున్నా... సిఎఫ్ఎంఎస్ ద్వారా తిరిగి చెల్లింపులు జరగకుండా కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనకపోవడం, అభివృద్ధి పనులు జరగకపోవడం వంటి పరిణామాలు ఎదురవుతున్నా అధికార వైసిపి ప్రజాప్రతినిధులకు పట్టకపోవడం గమనార్హం.

వి.హెచ్.రాజు